క్లుప్తంగా

పోడు పట్టాలు మంజూరుచేయండి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎన్‌.కల్యాణ్‌

సాలూరు: మండలంలోని కొత్తవలస పంచాయతీ పరిధిలో పోడు సాగు చేస్తున్న గిరిజన రైతులకు పట్టాలు మంజూరుచేయాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎన్‌.కల్యాణ్‌ కోరారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్‌ బాలమురళీ కృష్ణను ఆయన కార్యాలయంలో కలిశారు. పంచాయతీలోని కరకవలస, జనవరివలస, బుట్టిగానివలస, కొత్తవలస తదితర గ్రామాల్లో గిరిజనులు పోడు సాగు చేస్తున్నారని తెలిపారు. సాగు చేస్తున్న వారిలో అర్హులైన గిరిజనులకు పోడు పట్టాలు మంజూరుచేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. దీనిపై తహసీల్దార్‌ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో పలువురు గిరిజన రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీ చిన్నారులకు వలంటీర్ల భోజనాలు



చిన్నారులకు భోజనాలు పెడుతున్న వలంటీర్లు

బలిజిపేట: మండలంలోని పి.చాకరాపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు వలంటీర్లు భోజనాలు వండి శుక్రవారం కేంద్రం వద్ద వారికి పెట్టారు. అంగన్వాడీలు సమస్యల పరిష్కారం నిమిత్తం కేంద్రాలను మూసివేసి ధర్నా చేస్తుండడంతో మూడు రోజులనుంచి కేంద్రాలు తెరవలేదు. దీంతో చిన్నారులకు పౌష్టికాహారం లేకుండా పోయింది. ఎమ్మెల్యే జోగారావు, కలెక్టర్‌ ఆదేశాలతో మహిళా పోలీస్‌, వలంటీర్లు, మహిళా సంఘం అధ్యక్షురాలి సహకారంతో గ్రామ సర్పంచ్‌ కె.మోహనరావు చొరవతీసుకుని కేంద్రం వద్ద వంటలు వండించి చిన్నారులకు భోజనాలు ఏర్పాటుచేయించారు. ప్రతి గ్రామంలో ఈ విధంగానే వంటలు వండించి చిన్నారులకు పౌష్టికాహారం ఏర్పాటుచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థిని మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

గుమ్మలక్ష్మీపురం: మండల కేంద్రంలోని కేడీ కాలనీ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని బిడ్డిక సీత మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్‌కుమార్‌ ఓ ప్రకటనలో శుక్రవారం డిమాండ్‌ చేశారు. ఇదిలా ఉండగా, సీత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి గంగారావు కోరారు. శుక్రవారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన ఆయన విద్యార్థిని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతినెలా పాఠశాలలో మెడికల్‌ క్యాంపు నిర్వహించి, విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు చేయాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నాయకులు బి.అనిల్‌, ఎం.ఇండియా తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

సీతంపేట: ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని రైతు సాధికార సంస్థ ప్రతినిధి అనుప్‌కుమార్‌ దేవ్‌ తెలిపారు. మండలంలోని దారిమల్లి, నౌగుడ, దిబ్బగూడ గ్రామాల్లో చేపడుతున్న ప్రకృతి వ్యవసాయాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. ఏయే పంటలు వేయాలి, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఏ ముసలయ్య., ఎంటీ బాలు పాల్గొన్నారు.

అభినందనలు



బాక్సింగ్‌ విజేతలకు అభినందిస్తున్న ప్రిన్స్‌పాల్‌, పీడీ, కోచ్‌లు

భామిని: రాష్ట్రస్థాయి స్కూల్‌ గేమ్స్‌ ఫెడరేషన్‌ పోటీలలో భామిని ఏపీ మోడల్‌ స్కూల్‌ విద్యార్థులు అండర్‌–17 బాక్సింగ్‌ పోటీలలో విజేతలుగా నిలిచారు. దీంతో విద్యార్థులను ప్రిన్సిపాల్‌ రఘుపాత్రుని శివకుమార్‌ శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అండర్‌ –17 విభాగంలో ఎస్‌.జ్ఞానేశ్వరి సిల్వర్‌ మెడల్‌, ఎంకే శాంతికుమారి బ్రాంజ్‌ మెడల్‌.. అండర్‌–14 విభాగంలో పి.సాయి గణేష్‌ బ్రాంజ్‌ మెడల్‌ పతకాలు సాధించారన్నారు. కార్యక్రమంలో పీడీ శివరాంప్రసాద్‌, కోచ్‌ కె. సోమేష్‌, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా ఉండాలి

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు



నిడగల్లులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

సీతానగరం: సంక్షేమ ప్రదాత సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డికి ప్రజలంతా అండగా ఉండాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీతానగరం మండలంలోని నిడగల్లు సచివాలయం ఆవరణలో శుక్రవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలనుంచి అనుహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నాలుగున్నరేళ్లలో ప్రతి ఒక్కరికీ అందించినట్లు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకుంటున్న వారంతా రానున్న ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం రూ.27 కోట్ల,16 లక్షల 21వేల,624లతో మండలానికి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. త్వరలో నిడగల్లు జగన్నాథపురం గ్రామాల మధ్య బీటీరోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఇతర పార్టీలకు చెందిన నాయకులు గ్రామాలకు వచ్చి కల్లబొల్లి కబుర్లు చెబుతారని వాటిని నమ్మవద్దని కోరారు. అనంతరం జెడ్పీటీసీ ఎం బాబ్జీ, వైఎస్సార్‌సీపీ మండల సీనియర్‌ నాయకుడు బి.శ్రీరాములునాయుడు, సర్పంచ్‌ ఆరుద్రమ్మ, వైస్‌ ఎంపీపీ టి.సూర్యనారాయణ, పార్టీ మండల నాయకులు గాజాపు శ్రీనివాసరావు, ఉపసర్పంచ్‌ సింహాచలం, ఎంపీడీఓ ఎంఎల్‌ఎన్‌ ప్రసాద్‌, ఈఓపీఆర్డీ కుమార వర్మ సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. తరువాత వందలాది మంది అభిమానులతో సచివాలయం నుంచి పశువుల ఆస్పత్రి జంక్షన్‌ వరకూ ర్యాలీగా వచ్చి పార్టీ జెండాను ఎమ్మెల్యే జోగారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలుగ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు, పార్టీలో సేవలందిస్తున్న వివిధ కేడర్లలో పని చేస్తున్న నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



బలిజిపేట: పెద్దింపేటలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన జెడ్పీటీసీ రవికుమార్‌

సకాలంలో ధాన్యాన్ని పంపించాలి

- ఐటీడీఏ పీఓ సి. విష్ణుచరణ్‌



ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్‌

పార్వతీపురంటౌన్‌: సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు పంపించాలని ఐటీడీఏ పీఓ సి.విష్ణుచరణ్‌ కోరారు. ఈ మేరకు శుక్రవారం పార్వతీపురం మండలంలోని బెలగాం రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యాన్ని విక్రయించుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతులు, మిలర్లకు ఎటువంటి సంబంధం ఉండదని, కస్టోడియన్‌ అధికారులు పూర్తి బాధ్యత తీసుకుంటారని చెప్పారు. ధాన్యం తూకం అయి అధికారులు అప్పగించిన తరువాత రైతులకు ఎటువంటి సంబంధం ఉండదన్నారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా రైతు భరోసా కేంద్రంలో గాని, సివిల్‌ సప్లైస్‌ అధికారులను గాని సంప్రదించవచ్చని చెప్పారు. రైతు భరోసా కేంద్రం పరిధిలో మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో 740 ఎకరాల్లో పంట వేశారని, 1702 మెట్రిక్‌ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేయగా ఇప్పటివరకు 350 మెట్రిక్‌ టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. 24వేల గన్నీ బ్యాగులు సరఫరా చేశామని, ఇంకా 1500 గన్నీ బ్యాగులు అవసరమవుతాయని, మరిన్ని వాహనాలను సమకూర్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఏఓ అశోక్‌, సివిల్‌ సప్లైస్‌ అధికారులు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తీరిన రహదారి సమస్య



బీటీరోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

సీతానగరం: మండలంలోని అంటిపేట, వెంకటాపురం, వెన్నెల బుచ్చింపేట, కోమటిపల్లి గ్రామాలకు మెరుగైన రహదారిసౌకర్యం కల్పించడానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు అంటిపేట వద్ద బీటీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామాలకు అనుసంధానంగా బీటీరోడ్లు వేసినట్లు తెలిపారు. అంటిపేట నుంచి వెన్నెలబుచ్చింపేట, వెంకటాపురం, కోమటిపల్లి గ్రామాల వరకూ ఉన్న మెటల్‌ రోడ్డు వల్ల వర్షాకాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా బీటీరోడ్డు వేస్తామని ఇచ్చిన హామీ మేరకు రూ 1.46 కోట్లతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు చెప్పారు. మరో రెండు నెలల్లో బీటీరోడ్డు పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, వైఎస్సార్‌సీపీ మండల సీనియర్‌ నాయకుడు బి.శ్రీరాములునాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు, పార్టీ మండల నాయకులు ఎస్‌.తిరుపతిరావు, అంబటి కృష్ణంనాయుడు, సిరికిమహేశ్వరరావు, సర్పంచ్‌ బి.తిరుపతిరావు, వి దానబాబు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న ఎంఈఓ విమలా కుమారి

పార్వతీపురంటౌన్‌: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక భవిత కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి విమల కుమారి పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల విషయంలో, ఇటువంటి పిల్లలు కలిగిన తల్లిదండ్రులు, ఓర్పు సహనం కలిగి ఉండాలని ఆమె సూచించారు. వారికి దగ్గరగా ఉండి, పరిచర్యలు చేయడమే కాకుండా, వారిని భవిష్యత్తులో మంచి పిల్లలుగా మార్చే అవకాశం కల్పించేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వం తరఫున భవిత కేంద్రంలో ఇటువంటి పిల్లలకు ఎన్నో ఉపయోగకరమైన కార్యక్రమాలు చేపడతామని, వాటిని తల్లిదండ్రులు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా, ఆమె సొంత ఖర్చులతో, పలకలు, పుస్తకాలు, పెన్నులు దివ్యాంగులైన పిల్లలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త భానుమూర్తి మాట్లాడుతూ దివ్యాంగులైన పిల్లలకు వచ్చే రాయితీల గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు. ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వరప్రసాద్‌, ఐడీఎస్‌ఎస్‌టి నరసింహమూర్తి, ఐఈఆర్‌పీ ఆర్‌.తిరుమలాదేవి, కె.అనిత, గీత, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేత్ర శస్త్రచికిత్సకు 15 మంది పయనం



ఆస్పత్రికి బయలుదేరుతున్న రోగులు

కురుపాం: మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి నేత్ర శస్త్రచికిత్స కోసం 15 మంది విజయనగరం పుష్పగిరి కంటి ఆస్పత్రికి శుక్రవారం పయనమయ్యారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల పరిధిలో నిర్వహించిన వైద్య శిబిరాల్లో డాక్టర్‌ వైఎస్సార్‌ కంటి వెలుగు పథకం కింద నేత్ర వైద్య తనిఖీలు చేయగా, కంటి ఆపరేషన్లకు వీరంతా ఎంపికయ్యారని పార్వతీపురం మన్యం జిల్లా కంటి వెలుగు సెల్‌ నేత్ర వైద్యాధికారి జీరు నగేష్‌ రెడ్డి తెలిపారు. వీరందరికీ ఉచితంగా ఆపరేషన్‌ చేయడంతో పాటు రవాణా, వసతి, భోజనం, కళ్లద్దాలు, మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

తాళాలు వేయడం తగదు



బత్తిలి కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఉమామహేశ్వరి, సచివాలయ అధికారులు

భామిని: అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేయడం తగదని ఎంపీడీఓ జె.ఉమామహేశ్వరి అన్నారు. బత్తిలిలోని ఆరు కేంద్రాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. తాళాలు తీయించి పౌష్టికాహార నిల్వలను పరిశీలించి, అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక సచివాలయ వెల్ఫేర్‌ అసిస్టెంట్‌ నిమ్మల గంగారావు, డబ్ల్యూపీసీ వమ్మరవిల్లి జయంతి, నేరడి కార్యదర్శి లోవ అనసూయ ఆధ్వర్యంలో కేంద్రాల తాళాలు తీయించారు. పౌష్టికాహారం అందించడానికి తగిన నిల్వలు లేవని గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించారు.

తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు

సీతంపేట: అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె నేపథ్యంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీఓ కె. గీతాంజలి తెలిపారు. ఏజెన్సీలోని పలు కేంద్రాలను మహిళా పోలీసులు, వలంటీర్లు, ఎస్‌హెచ్‌జీ సభ్యుల సహకారంతో శుక్రవారం తెరిపించారు. మెనూ ప్రకారం లబ్ధిదారులకు భోజనాలు అందించారు.

సైన్స్‌ ఎగ్జిబిషన్‌లతో నైపుణ్యాల పెంపు



బలిజిపేట ఉన్నత పాఠశాలలో సైన్స్‌ ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన ఎంఈఓ సామల

బలిజిపేట: పాఠశాలల్లో నిర్వహిస్తున్న సైన్స్‌ ఎగ్జిబిషన్ల వల్ల విద్యార్థుల్లో వైజ్ఞానిక నైపుణ్యం పెరుగుతుందని ఎంఈఓ–1సామల సింహాచలం తెలిపారు. ఈ మేరకు బలిజిపేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఎగ్జిబిషన్‌ను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రదర్శనలను తిలకించి, అవి ఏవిధంగా పనిచేస్తాయి? వాటివల్ల ఎంటువంటి ప్రయోజనాలు సమకూరుతాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఇటువంటి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తే విద్యార్థులలో నైపుణ్యం పెరిగి ఎంతో అభివృద్ధి చెందుతారని అభిప్రాయ పడ్డారు. మండలస్థాయిలో నిర్వహించిన సైన్స్‌ ఎగ్జిబిషన్‌లో మంచి ప్రదర్శనలు ఇచ్చిన వారు జిల్లాస్థాయికి ఎంపిక వుతారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్‌ఎగ్జిబిషన్‌ పరిశీలన

మక్కువ: స్థానిక జిల్లా పరిషత్‌ పాఠశాలలో శుక్రవారం హెచ్‌ఎం హేమలత ఆధ్వర్యంలో ప్రారంభించిన సైన్స్‌ ఎగ్జిబిషన్‌ను వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు, ఎంఈఓలు సత్యనారాయణ, శ్యాంసుందరరావు పరిశీలించారు. పాఠశాలలో మండల స్థాయి టీచర్‌ ప్రాజెక్ట్‌, స్టూడెంట్‌ ప్రాజెక్ట్‌, గ్రూప్‌ ప్రాజెక్టులను విద్యార్థులు సంయుక్తంగా ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టులను పరిశీలించిన రంగునాయుడు, ఎంఈఓలు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్‌ ప్రాజెక్టులు

సాలూరు: సాలూరు, పాచిపెంట మండలాల్లో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్‌ ఎగ్జిబిషన్స్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. పట్టణంలోని ప్రభుత్వ గర్ల్స్‌ హైస్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీలను ఎంఈఓ రాజ్‌కుమార్‌ ప్రారంభించారు. 19 పాఠశాలలకు సంబంధించి 34 ప్రాజెక్టులు ఈ పోటీల్లో ప్రదర్శించినట్లు ఎంఈఓ తెలిపారు. పాచిపెంట మండలంలోని 15 పాఠశాలల నుంచి 30 ప్రాజెక్టులు ప్రదర్శించినట్లు ఎంఈఓ జోగారావు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన ప్రాజెక్టులను జిల్లాస్థాయికి ఎంపికచేయనున్నట్లు ఎంఈఓలు చెప్పారు.



సాలూరులో సైన్స్‌పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ రాజ్‌కుమార్‌



పాచిపెంటలో ప్రదర్శిస్తున్న ప్రాజెక్టులు



మక్కువ: సైన్స్‌ ఎగ్జిబిషన్‌ను కార్యక్రమాన్ని పరిశీలించిన మావుడి రంగునాయుడు



సీతానగరం: విద్యార్థుల ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈఓలు సూరిదేముడు, వెంకటరమణ

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్‌: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిధులతో మండలంలోని బాలగుడబ గ్రామంలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు శుక్రవారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో అవసరమైన సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మీ హామీలను నెరవేర్చాలనే తలంపుతో ప్రభుత్వం ఉందని, అలాగే మీరంతా కూడా సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డికి మద్దతు తెలిపి వచ్చే 2024 సాధారణ ఎన్నికల్లో సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌ పండు, మాజీ సర్పంచ్‌ ఎం.సత్యం నాయుడు, వైస్‌ సర్పంచ్‌ వి.శ్రీనివాసరావు, స్టేట్‌ డైరెక్టర్‌, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు కృషిచేయాలి

- డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ బి.జగన్నాథరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ బి.జగన్నాథరావు

పార్వతీపురంటౌన్‌: రక్తహీనత నివారణకు కృషిచేయాలని వ్యాధి గ్రస్తులను గుర్తించాలని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్‌ బి.జగన్నాథరావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఆవరణలో ఏఎన్‌ఎంలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో ఏఎన్‌ఎంలు, హిమోగ్లోబిన్‌ టెస్టుపై పూర్తి అవగాహన కలిగి ఉండి వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించాలని సూచించారు. హిమోగ్లోబిన్‌ టెస్టు నిర్వహణలో మెలకువలను వివరించారు. గ్రామాలకు వెళ్లేటప్పుడు గర్భిణులు, కౌమార బాలికలకు రక్తపరీక్షలు నిర్వహించడం ద్వారా రక్తహీనతను గుర్తించవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి ఎం.వినోద్‌, డీపీహెచ్‌ఎన్‌ఓ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్ర సాధకుడు పొట్టి శ్రీరాములు

- జాయింట్‌ కలెక్టర్‌ గోవిందరావు



పొట్టి శ్రీరాములు చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న జాయింట్‌ కలెక్టర్‌ గోవిందరావు తదితరులు

పార్వతీపురం: ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు త్యాగఫలితంగా ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రం ఏర్పడిందని పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్‌ కలెక్టర్‌ ఆర్‌.గోవిందరావు అన్నారు. పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్‌ కలెక్టర్‌ మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని, ఆయన ప్రాణత్యాగ ఫలితంగా భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటయ్యాయని తెలిపారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ ఆశయాల కోసం పనిచేసిన మహనీయుడు శ్రీరాములు అని కొనియాడారు. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎస్‌.కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్‌పాల్‌, మత్స్యశాఖ అధికారి తిరుపతయ్య, మార్కెటింగ్‌ ఎ.డి ఎల్‌ అశోక్‌ కుమార్‌, సివిల్‌ సప్లయిస్‌ జిల్లా మేనేజర్‌ దేవ్ళ నాయక్‌, నీటిపారుదల శాఖ ఎస్‌ఈ వైవీ.రాజరాజేశ్వరి, జిల్లా కో ఆపరేటివ్‌ అధికారి బి.సన్యాసి నాయుడు, కలెక్టరేట్‌ సూపరింటెండెంట్లు శ్రీరామూర్తి, రవికుమార్‌, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బలిజిపేట: పెదపెంకిలో నేతాజీ గ్రంథాలయం వద్ద అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసిన గ్రామస్తులు

ప్రజా సేవే ముఖ్యం



శిక్షణలో పాల్గొన్న వలంటీర్లు, సచివాలయ సిబ్బంది

- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తించాలి
- ఏపీఎస్‌ఐఆర్డీపీఆర్‌ డైరెక్టర్‌ మురళి



శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఏపీఎస్‌ఐఆర్డీపీఆర్‌ డైరెక్టర్‌ మురళి

పార్వతీపురంటౌన్‌: గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సచివాలయ వ్యవస్థలో మనమంతా సేవకులం..అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూద్దాం..గిరిజనులకు మేలు చేద్దాం..సేవాభావంతో ముందుకు సాగుదామని ఏపీ స్టేట్‌ ఇనిస్టిట్యూట్‌ ఆఫ్‌ రూరల్‌ డెవలప్‌మెంట్‌ అండ్‌ పంచాయతీరాజ్‌ (ఏపీఎస్‌ఐఆర్‌ పీఆర్‌) డైరెక్టర్‌ జె.మురళి అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సచివాలయ సేవలు మరింత మెరుగ్గా ప్రజలకు అందజేసేందుకు వీలుగా సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన స్థానిక ఐటీడీఏ సామాజిక భవనంలో గ్రామ సచివాలయ సిబ్బందికి ఇస్తున్న శిక్షణకేంద్రాన్ని సందర్శించారు. శిక్షణ తీరు, ఎంతవరకు ఉపయోగపడుతోందన్న విషయాన్ని సచివాలయ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక పరమైన సమస్యలను అధిగమించడంపై విజయవాడలో 20మందికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చామని, వారితో మిగిలిన సిబ్బందికి శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే సీఎం ఆశయమన్నారు. టీమ్‌వర్క్‌ చేస్తే ఒత్తిడి పోతుందని, విధులపై పూర్తిస్థాయిలో అవగాహన ఉంటే తప్పులు చేసే అవకాశం ఉండదన్నారు. కార్యక్రమంలో అబ్జర్వర్‌ కేశవరెడ్డి, డీఎల్‌డీఓ ఎన్‌.రమేష్‌ రామన్‌, ఎంసీడీఓ ఎస్‌కేఎం అఖీబ్‌ జావేద్‌, డీఎల్‌పీఓ ఎన్‌.నాగభూషణరావు, ఈఓపీఆర్‌డీ ఎన్‌.కృష్ణుడు తదితరులు పాల్గొన్నా రు.

విధులకు ఆటంకపరచడం సరికాదు

భామిని: అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెను న్యాయబద్ధంగా చేసుకోవచ్చు కాని విధులకు ఆటంకపరచరాదని ఎంపీడీఓ జె.ఉమామహేశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్‌ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మెలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ,కేంద్రాలకు తాళాలు వేయవద్దని సూచించారు. వెంటనే తాళాలను వీఓఏలు, ఎస్